నిజామాబాద్ | కామారెడ్డి
వార్త

# రోడ్డు.. ఫుట్‌పాత్ కబ్జా..!

◆ఫుట్ పాత్‌లు అక్రమ పార్కింగ్‌లతో కబ్జా ◆ పట్టించుకోని ట్రాఫిక్ పోలీసులు, అధికారులు






**నిజామాబాద్, ప్రభాతవార్త**

నిజామాబాద్ పరిధిలో అభివృద్ధిలో భాగంగా అధికార, ప్రజాప్రతినిధులు నియోజకవర్గంలోని డివిజన్ ప్రజల సంక్షేమం, సౌకర్యాల కోసం కోట్ల రూపాయల నిధులను ఖర్చుపెట్టి రహదారులను, ఫుట్‌పాత్‌లను నూతన సిసి రోడ్లతో అభివృద్ధి చేస్తుంటే మరోవైపు అక్రమార్కులు రోడ్డును కబ్జా చేసి తమ తమ వ్యాపార పార్కింగ్ లకు వినియోగిస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే బస్టాండ్ ప్రాంతం అక్రమంగా పార్కింగ్ చేస్తున్న వాహనాలతో కిటకిటలాడుతుంది పక్కనే హాస్పిటల్లు ఉన్న పట్టించుకునే అధికారులు లేకుండా పోయారు. ట్రాఫిక్ పోలీసులు ఉన్న మొక్కుబడిగా రావడం పోవడం తప్ప ఫుట్పాత్ రోడ్లపై అక్రమ పార్కింగ్లను తొలగించారు. కేవలం ఫోటోలు తీసుకుని పోవడం తప్ప సమస్యను పరిష్కరించాలన్న చిత్తశుద్ధి లేకపోవడం పాదచారుల పాలిట శాపంగా మారింది. అత్యవసర పరిస్థితుల్లో కనీసం అంబులెన్స్ రావాలన్నా ఆ అక్రమ పార్కింగ్ మార్గం వాహనాల మధ్య వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. గత కొన్ని ఏళ్లుగా ఒకే ప్రాంతంలో తమ వ్యాపారాలు కొనసాగుతుండటంతో కొంతమంది అధికారుల సహకారంతో ఇలా రహదారుల కబ్జా ఫుట్‌పాత్‌లను ఆక్రమిస్తూ తమ తమ పార్కింగ్‌లకు వినియోగిస్తున్నారు. నిత్యం ప్రజలతో కిటకిటలాడే ప్రాంతంలో ఫుట్‌పాత్‌లు ఆక్రమణలకు గురవుతున్న ట్రాఫిక్ పోలీసులు, మున్సిపల్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేకపోతున్నారు అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. ఏది ఏమైనా అధికారులను నిర్లక్ష్యంతో రోడ్లు, ఫుట్‌పాత్‌లు దర్జాగా కబ్జా అవుతున్నాయి.



## 'అన్ని వర్గాల సంక్షేమమే సీఎం లక్ష్యం'

**డిచ్‌పల్లి, ప్రభాతవార్త**



అత్యవసర సమయాల్లో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకునే పేదలను ఆదుకోవడమే ముఖ్యమంత్రి సహాయనిధి లక్ష్యమని లిజిల్లా యువ నాయకులు జిల్లా పరిషత్ ఆర్థిక ప్రణాళిక సభ్యులు బజి రెడీ జగన్మోహన్ నేడు ఎమ్మెల్యే గారి నివాసంలో గౌరవనీయులు రాష్ట్ర ఆర్టీసీ కార్పొరేషన్ చైర్మన్ రూరల్ గ్రామీణ శాసనసభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్ గారి ఆదేశాల మేరకు, లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన లిజిల్లా యువ నాయకులు జిల్లా పరిషత్ ఆర్థిక ప్రణాళిక సంఘ సభ్యులు ధర్పల్లి జెడ్పిటిసి బాజిరెడ్డి జగన్మోహన్ సందర్భంగా లిబాజిరెడ్డి జగన్మోహన్ లి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అన్ని వర్గాల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని ఆయన అన్నారు. పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎంతో మందికి ఉపయోగకరంగా ఉందన్నారు. నిజామాబాద్ గ్రామీణ నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటికే దాదాపు వేలాది కుటుంబాలను సీఎం సహాయ నిధి ద్వారా ఆదుకు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ సంగీత రాజేందర్ , రైతు సమన్వయ సమితి అధ్యక్షులు ఆకుల తిరుమల్, ధర్పల్లి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మహిపాల్ యాదవ్, కెసిఆర్ సేవాదళ్ కన్వీనర్ కోర్వ దేవేందర్ , సర్పంచుల ఫోరం అధ్యక్షులు సత్యనారాయణ. ఎలా రెడ్డిపల్లి సర్పంచ్ గుర్రపు నరేష్, ఎంపిటిసి తలారి బాపురావు, టిఆర్ఎస్ పార్టీ మండల జనరల్ సెక్రెటరీ పులి శ్రీనివాస్ , గ్రామ శాఖ అధ్యక్షుడు హనుమాన్లు, సామాజిక కార్యకర్త పులి సాగర్, మండల పార్టీ కోశాధికారి పంపరి రమేష్, టిఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు పులి వసంత , యువజన విభాగం నాయకులు, నవనీత్ పాల్గొన్నారు.

## వెంకటేశ్వర దేవస్థానం అతిథి గృహాన్ని ప్రారంభించిన సభాపతి

**బాన్సువాడ, నవంబర్ 12, ప్రభాతవార్త**



బాన్సువాడ నియోజకవర్గంలోని బీర్కూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో శనివారం శ్రీ వేంకటేశ్వర తెలంగాణ తిరుమల దేవస్థానం వద్ద నూతనంగా నిర్మించిన శ్రీనివాస అతిధి గృహన్ని తెలంగాణ రాష్ట్ర శాసనసభ సభాపతి పోచారం శ్రీనివాస రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి అలోల్ల ఇంద్రకరణ్ రెడ్డి, రోడ్లు, భవనల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిల చేతులమీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు బి బి పాటిల్, జుక్కల్ శాసన సభ్యులు హన్మంత్ షిండే, ఎల్లారెడ్డి శాసనసభ్యులు జాజాల సురేందర్, జిల్లా పరిషత్ చైర్మన్లు దఫేదార్ శోభ రాజు, దాదన్నగారి విఠల్ రావు, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, పోచారం సురేందర్ రెడ్డి, బాన్సువాడ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## 'జాతికి కాదు అంబానీ, అదానిలకు అంకితం ఇవ్వడానికి వస్తున్నారు'

**బాన్సువాడ, నవంబర్12, ప్రభాతవార్త**



జాతికి అంకితం కాదు ముఖేష్కో అంబానీతో ఆదానీకు ఇవ్వడానికే ప్రధానమంత్రి వస్తున్నారని సిపిఐ సిపిఎం నాయకులు శనివారం మండిపడ్డారు. భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రానికి రామగుండంలో ఉన్న ఫ్యాక్టరీని ప్రారంభించడానికి వస్తున్న సందర్భంగా బాన్సువాడలో సిపిఎం సిపిఐ పార్టీ నాయకుల్ని అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రామ గుండం లో ఉన్న ఫ్యాక్టరీ 1970లో శంకుస్థాపన చేసి 1980లో ప్రారంభించడం జరిగింది 400 ఎకరాలు 2000 కార్మికులు పనిచేస్తున్న ఫ్యాక్టరీని 1998లో వాజ్పేయి ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం ఆ యొక్క ఫ్యాక్టరీని మూతపడేలాగా చేసింది యూపీఏ వన్ ప్రభుత్వం వచ్చినప్పుడు కమ్యూనిస్టులు యూపీ వన్ ప్రభుత్వానికి హెచ్చరిక చేసి అక్కడ ఉన్న ఫ్యాక్టరీ వెంటనే పున ప్రారంభించాలని డిమాండ్ చేయడంతో యూపీ వన్ ప్రభుత్వం 10000 కోట్ల రూపాయలు ఫ్యాక్టరీకి అప్పుల్ని తీర్చడం జరిగింది. నరేంద్ర మోడీ వచ్చి ఆ యొక్క ఫ్యాక్టరీని ప్రారంభించడానికి చెప్తా ఉన్నారు ఇది వాస్తవం కాదు బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో దేశంలో ఉన్న ఫ్యాక్టర్లన్నీ ప్రభుత్వం పరం చేయడం కోసం పనిచేస్తున్న ప్రభుత్వం నరేంద్ర మోడీ కన్ను ఈ రామగుండం ఫ్యాక్టరీ పైన పడ్డది ఈ ఫ్యాక్టరీ కూడా త్వరలో బందు పడే విధంగా చేయడం కోసమే వస్తామన్నారు జాతికి అంకితం కాదు ఏ ముఖేష్ అంబానీను లేదా ఆదాని కి ఇవ్వడం కోసం ఆయన వస్తున్నాడు తెలంగాణ ప్రజానీకాన్ని మరొకసారి మోసం మోసం చేయడానికి నరేంద్ర మోడీ వస్తున్నారు కమ్యూనిస్టు పార్టీలుగా ఒకటే చెప్తా ఉన్నాం ప్రధానమంత్రి కి లేబర్ కోట్లను వెంటనే వ్యక్తి వేయాలి అని డిమాండ్ చేస్తా ఉన్నాము లేకపోతే మాత్రం తప్పకుండా భవిష్యత్తులో మీరు కాల గర్భంలో కలిసి రోజులు దగ్గరపడ్డాయని చెప్పేసి హెచ్చరిస్తున్నాం అన్నారు .ఈ కార్యక్రమంలో సిపిఎం డివిజన్ కార్యదర్శి జే రవీందర్, సి.పి.ఐ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ దుబాస్ రాములు పాల్గొన్నారు.



## ఘనంగా సంకష్టహర చతర్థి వేడుకలు

**పిట్లం, నవంబర్13, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో సంకష్టహర చతుర్థి వేడుకలు ఘనం గా నిర్వహించారు. ఉదయం గణ పతి హోమం నిర్వహించగా అందులో నర్సగౌడ్ గురుస్వామి దంపతులు హోమం కార్య క్రమంలో పాల్గొ న్నారు. రాత్రికి వినాయకుడి ఆలయంలో పూజ కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

## ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తా

**బాన్సువాడ నవంబర్12 ప్రభాతావార్త**

తెలంగాణ తిరుపతి దేవస్థానం అభివృద్ధికి నా వంతు సహకారం అందిస్తానని తెలంగాణ దేవదాస్ శాఖ మంత్రి శనివారం తెలిపారు. అంతకుముందు తెలంగాణ తిరుపతి ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన అనంతరం మాట్లాడుతూదేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి. ముఖ్యమంత్రి దైవ భక్తుడు. రూ. 1200 కోట్ల వ్యయంతో కృష్ణ శిలతో యాదాద్రిని నిర్మించారు. పోచారం శ్రీనివాస రెడ్డి భక్తితో నియోజకవర్గంలో ఆలయాలను అభివృద్ధి చేస్తున్నారు. ఈ దేవాలయం అభివృద్ధి కోసం మా వంతుగా సహకారం అందిస్తా అన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**బాల్కొండ, ప్రభాతవార్త**

బాల్కొండ మండలంలోని 4 గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు శనివారం మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు అయిన చెక్కులను తెరాస మండల పార్టీ అధ్యక్షుడు బద్దం ప్రవీణ్ రెడ్డి బాధితుల కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖ మంత్రి ప్రశాంత్ రెడ్డి గారి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద, సామాన్య, ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని అన్నారు. అనారోగ్యంతో హసూపత్రిలో చేరిన పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మెరుగైన వైద్యం అందుతోందని మంత్రి ప్రశాంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో 6 కుటుంబాలకు లబ్దిచేకూరేలా ముఖ్యమంత్రి ఆర్థిక సహాయనిధి చెక్కులను అందజేయడం జరిగిందని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం నిరుపేదల కోసం మెరుగైన వైద్యం అందించేందుకు వెసులుబాటు కల్పిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి సహా య ద్వారా ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలను ఆదుకుంటున్నారని అన్నారు. లబ్ధి పొందిన కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి ప్రశాంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మొత్తం వ్యయం రూ277,500(రెండు లక్షల డెబ్బయి ఏడూ వేల ఐదు వందలు) వ్యయంతో కూడిన చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లావణ్య-లింగాగౌడ్, జడ్పీటీసీ సభ్యులు దాసరి లావణ్య-వెంకటేష్,వైస్ ఎంపీపీ శ్రీకాంత్ యాదవ్,నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు తౌటు గంగాధర్,తెరాస మండల ప్రధాన కార్యదర్శి పుప్పాల విద్యా సాగర్,రైతు బంధు మండల కో ఆర్డినేటర్ నాగులపల్లి రాజేశ్వర్,గ్రామ శాఖ అధ్యక్షులు సాగర్ యాదవ్,కోటగిరి శ్రీకాంత్ చారి, ఎనుగందుల శ్రీనివాస్,సర్పంచిలు చాట్లపల్లి వనజ - గోవర్ధన్ గౌడ్,నాగులపల్లి భూదేవి-కిషన్, సంతకుల సాయమ్మ-జువ్వన్న,ఎంపీటీసీ సభ్యులు మామిడి రాకేష్,%జూ% నారాయణ,ఉప సర్పంచ్లు షేక్ వాహబ్,మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఫయాజ్ అలీ,సొసైటీ డైరెక్టర్ డాక్టర్ ప్రసాద్ గౌడ్, వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వేంపల్లి చిన్న బాల్ రాజేశ్వర్, సయ్యద్ మాజారోద్దీన్, మాజీ ఎంపిపి కిషన్,మాజీ కో ఆప్షన్ సభ్యులు %హీూ% షాహిద్, తెరాస మండల నాయకులు ద్యావతి రాజు, ధర్మాయి రాజేందర్, గడ్డం రవి, దుదాడి సూర్య ప్రకాష్,నల్లూరి హరికృష్ణ,తోపారం గంగాధర్, షేక్ ఆరిఫ్,తొగటి మురళీ,నార్ల రాజు, పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి పేదలకు వరం

**నిజాంసాగర్ నవంబర్ 12, ప్రభాతవార్త:**



ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయనిదితో నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్య చికిత్సల కోసం ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నారని మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సాదుల సత్యనారాయణ, మాగి జీఎస్ఆర్ ఫ్యాక్టరీ సిడిసి చైర్మన్ గంగారెడ్డి అన్నారు. శనివారం నిజాంసాగర్ మండలంలోని కోమలంచ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన గణపతి లక్ష రూపాయలు, కుర్మ గంగయ్య 21 వేల రూపాయలు, కుర్మ మల్లేష్ 20వేల రూపాయలను సీఎం సహాయ నిధి కింద మంజూరు చేయడం జరిగిందన్నారు. పేద ప్రజలకు ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్య చికి త్సలు చేసుకోని ముఖ్యమంత్రి సహాయనిధి కింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు వెను వెంటనే ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నారని తెలిపారు.గతంలో ఏ ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు చేయలేదన్నారు. నిరుపేదలకు చికిత్సలు చేసుకుని ఆరోగ్యవంతంగా ఉండేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. సీఎం కేసీఆర్ సర్కార్ పేద ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కో- ఆప్షన్ మహమ్మద్ అబ్దుల్ ఇస్మాయిల్, టిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు బాల్ రాంరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## విద్యార్థులకు వస్త్ర వేషధారణ పోటీలు




**బోధన్, నవంబర్12 ప్రభాతవార్త :**

బోధన్ పట్టణంలోని శ్రీ విజయ సాయి పాఠశాలలో శనివారం విద్యార్థులకు వస్త్ర వేషధారణ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ వేషధారణ వేసి పోటీలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు పాఠశాల ప్రదానోధ్యాపకుడు కృష్ణ మోహన్ చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు, విద్యార్థిని విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 'బాన్సువాడ గడ్డని బిజెపి అడ్డగా మారుస్తా'

**బాన్సువాడ నవంబర్ 12 ప్రభాతావార్త**

బాన్సువాడ గడ్డ ని బిజెపి అడ్డంగా మార్చడమే నా లక్ష్యంగా నా పనిచేస్తానని బీజేవైఎం నూతన అధ్యక్షులు అశ్విన్ గుప్తా శనివారం స్పష్టం చేశారు. భారతీయ జనతా పార్టీ బాన్సువాడ మండల కార్యవర్గ సమావేశంలో భారతీయ జనతా యువమోర్చా బాన్స్వాడ అర్బన్ మండల నూతన కార్యవర్గాన్ని నియమించడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు తీసుకున్న బీజేవైఎం నాయకులకు పార్టీ అసెంబ్లీ కన్వీనర్ చిదుర సాయిలు, ప్రధాన కార్యదర్శి కోణాల గంగారెడ్డి , నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ బీజేవైఎం బాన్సువాడ అధ్యక్షులు గా ఉప్పల అశ్విన్ గుప్తా ని ప్రధాన కార్యదర్శిగా వాల్మీకి విశాల్ ఉపాధ్యక్షులుగా వట్లం వెంకట్ నితిన్ చారి ప్రవీణ్ కుమార్ కార్యదర్శులుగా మహాదేవ్ అజయ్ మెరుగు శివ చరణ్ జలాల్పూర్ భరత్ జైత్రం రాథోడ్ వాల్మీకి విజయ్ లను పార్టీ మండల కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు అశ్విన్ గుప్తా మాట్లాడుతూ బాన్సువాడ నియోజకవర్గ హెడ్ క్వార్టర్ అయినటువంటి బాన్సువాడ పట్టణంలో యువకుల సమస్యల పైన నిరంతర పోరాటం కొనసాగిస్తూ రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీని బాన్సువాడ గడ్డపైన అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా బాన్స్వాడ బీజేవైఎం నూతన కమిటీ పనిచేస్తుందని అన్నారు.



## 'పద్మశాలిల అభివృద్ధికి కృషి చేస్తా'

**ఆర్మూర్, ప్రభాతవార్త**



ఆర్మూర్ నియోజకవర్గం ఆర్మూరు మున్సిపల్ పట్టణ పద్మశాలి అధ్యక్షుని ఎన్నికల్లో అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న అంబాల శ్రీనివాస్‌కి పూర్తి మద్దతు తెలుపుతున్న చేనేత కాలనీ రెండో వార్డ్ వందేమాతరం యూత్, పద్మశాలి యువజన సంఘం సభ్యులు అత్యధిక మెజారిటీతో గెలవాలని శ్రీనివాస్ పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో శ్రీనివాస్‌ని అభినం దించడం జరిగింది. ఉంగరం గుర్తుకే ఓటు వేసి శీనన్న గెలిపిం చుకునే బాధ్యత మనందరిని యువజన సంఘ సభ్యులు తీర్మానించుకున్నామని తెలిపారు ఈ సందర్భంగా పద్మశాలి పట్టణ అధ్యక్షుడిగా ఎన్నికల్లో పోటీ చేస్తున్న అంబాల శ్రీనివాస్ మాట్లాడుతూ తాను ఎల్లప్పుడూ పద్మశాలీల అభివృద్ధికై కృషి చేస్తానని ప్రతి ఒక్కరిని కుటుంబ సభ్యులుగా భావించి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని చేనేత కాలనీలో తనకి పూర్తి మద్దతు తెలుపుతున్న యువజన సంఘం సభ్యులకు వందేమాతరం యూత్ సభ్యులకు రాబోయే కాలంలో అన్ని సౌకర్యాలు కల్పిస్తానని తెలిపారు భవన నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు. అలాగే పద్మశాలి యువజన సంఘం అధ్యక్ష కార్యవర్గ బృందామ్ మాట్లాడుతూ ఆర్మూరు పట్టణంలో సుమారు పద్మశాలి అన్ని తర్పలలో కలిపి1200 ఓట్లు ఉంటాయని మా యువజన సంఘం తరపున ప్రతి ఒక్కరికి తెలియజేసే ఆశయం ఒక్కటే శీనన్న గారికి ఉంగరం గుర్తుకే ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించుకుందామని అలాగే చేనేత కాలనీలో గల పద్మశాలి ఓటర్లు అందరూ ముకతంతో అంబాల శ్రీనివాస్ అన్నను గెలిపించుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో చేనేత కాలనీ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు మాన్పూర్ రాజేంద్రప్రసాద్,నవీన్, రాహుల్ స్వామి, నవనీత్, తేజ ,శరత్, శ్రీను, ప్రశాంత్ దామోదర్ ,లోహిత్ ,రవి ధర్మవీర్ ,విజయ్, రవి ,నరేందర్ విష్ణు, నరేష్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రులను కలిసిన బోధన్ మండల తెరాస నాయకులు

**బోధన్,నవంబర్12 ప్రభాతవార్త :**

బాన్సువాడ నియోజకవర్గంలోని తిమ్మాపూర్ గ్రామంలో గల తెలంగాణ తిరుమల దేవస్థానంలో బోధన్ మండల తెరాస నాయ కులు సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి లకు పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా బోధన్ మండలంలో ఉన్న మందిరాలకు ధూప దీప నైవేద్యాల కోసం అనుమతులు ఇవ్వాలని, దేవాదాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించారని నాయకులు తెలిపారు. ఇట్టి విషయమై బోధన్ మండల ప్రజల తరపున మంత్రులకు, సభాపతికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీసీసీబీ డైరెక్టర్ గిర్ధావార్ గంగారెడ్డి, మండల మాజీ రైసస కన్వీనర్ బుద్ధె రాజేశ్వర్, ఉన్నారు.



## 'ప్రధాని రాకతో అరెస్టులు చేయడమా'



**బోధన్, నవంబర్12 (ప్రభాతవార్త) :**
ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలుగు రాష్ట్రాలకు వస్తున్న నేపథ్యంలో పోలీసులు వామపక్ష పార్టీల నాయకులను అరెస్టు చేయడం సిగ్గుచేటని, ఇట్టి చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని వామపక్ష నాయకులు ఆరోపించారు. నరేంద్రమోదీ తెలంగాణ రాష్ట్రంలో ఉక్కు కర్మాగారం ప్రారంభోత్సవానికి వస్తున్న సందర్భంగా వామపక్ష పార్టీలకు చెందిన పలువురు నేతలను శుక్రవారం బోధన్ పట్టణ సీఐ ప్రేమ్ కుమార్ అరెస్టు చేసి ఠాణాకు తరలించారు. ఇందులో వామపక్ష పార్టీల నాయకులు ఏశాల గంగా ధర్, శంకర్ గౌడ్, వరదయ్య, గంగాధర్ అప్ప, సంజీవ్ కుమార్, ఉన్నారు.

## నవంబర్ 15 నుండి 'మన ఊరు మన ఎమ్మెల్యే'

**బోధన్,నవంబర్12 ప్రభాతవార్త :**
మన ఊరు మన ఎమ్మెల్యే కార్యక్రమంలో భాగంగా రెండో విడత నవంబర్ 15 నుండి బోధన్ ఎమ్మెల్యే షకీల్ నియోజకవర్గంలోని పలు గ్రామాలలో పర్యటించనున్నట్లు ఎమ్మెల్యే పిఏ అఖిల్ ఒక ప్రకటనలో తెలిపారు. 15న నవీపేట్ మండలంలోని నాడాపూర్, జన్నేపల్లి గ్రామాలలో గడపగడపకు పాదయాత్ర చేపట్టిన అనంతరం సభ నిర్వహించనున్నారు. 16న రెంజల్ మండలంలోని బోర్గాం, తాడ్ బిలోలి గ్రామాలలో గడపగడపకు పాదయాత్ర చేపట్టిన అనంతరం సభ నిర్వహించనున్నారు. 17న ఎడపల్లి మండలంలోని అంబం, ఏఆర్పి గ్రామాలలో పాదయాత్ర చేపట్టనున్నారు. 18న బోధన్ మండలంలోని లంగ్డాపూర్, పెగడాపల్లి గ్రామాలలో పాదయాత్ర అనంతరం ప్రజలతో సమావేశం నిర్వహిస్తారు. 19న బోధన్ పట్టణంలోని శక్కర్ నగర్ లోని 3,వ వార్డు, 22వ వార్డులలో పాదయాత్ర చేపట్టిన తరువాత ప్రజలతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు భారీ సంఖ్యలో వచ్చి జయప్రదం చేయవలసిందిగా కోరారు.

## ప్రభుత్వ విప్‌ను పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్



**బిక్కనూర్, ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ మాతృమూర్తి గంప రాజవ్వ ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకొని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ప్రభుత్వ విప్ సయ్యద్ యూసుఫ్ అలీ శనివారం బస్వాపూర్ గ్రామానికి చేరుకొని గంప రాజవ్వ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ ను పరామర్శించారు. అలాగే కామారెడ్డి జిల్లా మొదటి కలెక్టర్ డాక్టర్ సత్యనారాయణ ప్రభుత్వవిప్ గంపను పరామర్శించారు.

## వరి ధాన్యం లోడుతో వెళుతున్న లారీ బోల్తా



**బిక్కనూర్, ప్రభాతవార్త:**
మండలంలోని పెద్ద మల్లారెడ్డి సింగిల్ విండోస్ సొసైటీ పరిధిలో ప్రభుత్వ వరి కొనుగోలు కేంద్రం నుండి వరి ధాన్యాన్ని తీసుకు వెళుతున్న లారీ శనివారం తెల్లవారుజామున బోల్తా పడింది. దీంతో అందులో ప్రయాణిస్తున్న లారీ డ్రైవర్ కు స్వల్ప గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న సింగిల్ విండో సొసైటీ చైర్మన్ బాలగోని రాజా గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో 81 కేసుల పరిష్కారం




**బోధన్, నవంబర్12 ప్రభాతవార్త :**
జాతీయ లోక్ అదాలత్‌లో 81 కేసులు పరిష్కరించబడ్డాయని మండల చైర్మన్, ఐదవ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. నేషనల్ లీగల్ సర్వీస్ సంస్థ ఆదేశాల మేరకు శనివారం బోధన్ పట్టణంలోని కోర్టు సముదాయ భవనంలో మూడు బెంచ్ లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మొదటి బెంచ్ లో న్యాయమూర్తి ఎస్ రవికుమార్, న్యాయవాది మధు సింగ్, రెండవ బెంచ్ లో సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్, న్యాయవాది మారుతి రావు కన్నా, మూడవ బెంచ్ లో ఇంచార్జి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి మల్లాది అపర్ణ, న్యాయవాది ఎస్ఆర్ లక్ష్మి సభ్యులసమక్షంలో పరిష్కరించడం జరిగిందని అన్నారు.

## క్రీడలతోనే మానసిక ఉల్లాసం

**నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త**
క్రీడాలతోనే మానసిక ఉల్లాసమని విద్యుత్ శాఖ ఎస్ ఈ ఆపరేషన్ రవీందర్ అన్నారు. టిఎస్ ట్రాన్స్కో టీఎస్ ట్రాన్స్కో ఇంటర్ సర్కిల్ ఫుట్బాల్ టైం టేబుల్ టెన్నిస్ గవర్నమెంట్ ఈనెల 15 నుంచి 17 వరకు జరగనున్నాయి. శనివారం నిజామాబాదులోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో ప్రాక్టీస్ మ్యాచ్లో పాల్గొన్న క్రీడాకారులను ఎస్ఈ అభినందించారు. స్పోర్ట్స్ కౌన్సిల్ జనరల్ సెక్రెటరీ గంగారాం, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజశేఖర్ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారు



**నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త**
ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నగర ఎమ్మెల్యేబిగాల గణేష్ చేస్తున్న నగర అభివృద్ధి, పనులకు ఆకర్షితులై తెరాస పార్టీలో చేరిన 45వ డివిజన్ కార్పొరేటర్ ఆకుల హేమలత శ్రీనివాస్ గార్లను నగర మేయర్ క్యాంప్ కార్యాలయంలో పుష్పగుచ్ఛాన్ని అందించి స్వాగతం పలుకుతూ శాలువాతో సత్కరించి మిఠాయిలు తినిపించిన నగర మేయర్ దండు నీతూ కిరణ్ శేఖర్ మరియు కార్పొరేటర్లు తెరాస నగర అధ్యక్షులు సిర్ప రాజు నాయకులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం



**నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త**
గత రెండు రోజులుగా నిజామాబాద్ జిల్లాలో ఉన్న సిపిఎం పార్టీ కార్యకర్తలను నాయకులను అక్రమంగా పోలీసులు చేత అరెస్టులు చేసి నిర్బంధించటాన్ని జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర విభజన సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, పెరిగిన నిత్యవసర సరుకుల ధరలను తగ్గించాలని ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అక్రమంగా అరెస్టు చేసిన పార్టీ కార్యకర్తలు నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.

## శివాలయం చైర్మన్‌ను పరామర్శించిన బిజెపి నాయకుడు

**నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త**
బుజ్జి కుమారుడు రోహన్ ప్రమాదవశాత్తు మరణించాడు. విషయం తెలుసుకున్న బిజెపి సీనియర్ నాయకుడు మేడపాటి ప్రకాశ్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బోధన్ పట్టణ అధ్యక్షుడు కొలిపాక బాలరాజ్,బిజెపి జిల్లా కార్యదర్శి సుధాకర్ చారి, సీనియర్ నాయకుడు ప్రభాకర్ చారి, ప్రధాన కార్యదర్శి వాసు, ఎర్రం శ్రీనివాస్,వేటగిరి రవి తదితరులు పాల్గొన్నారు.

## 15న దివ్యాంగుల వైద్య శిబిరం

**నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త**
నిజామాబాద్ నగరంలోని మోడ్రన్ పబ్లిక్ పాఠశాలలో ఈనెల 15 తేదీన దివ్యాంగులకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు %ణజూ% దుర్గాప్రసాద్ తెలిపారు. తెలంగాణ సమగ్ర శిక్షణ ఆర్టిఫిషియల్ లింబ్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహిస్తున్నారని, శిబిరానికి హాజరయ్యే వారు రెండు ఫొటోలు, ఆధార్ కార్డు, ఆదాయ ధ్రువపత్రం, తెల్ల రేషన్ కార్డు, సదరం సర్టిఫికెట్ తీసుకువాలన్నారు.

## అక్రమంగా అరెస్ట్ చేసిన వారిని విడుదల చేయాలి

**నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త**
గత రెండు రోజులుగా నిజామాబాద్ జిల్లాలో ఉన్న సిపిఎం పార్టీ కార్యకర్తలను, నాయకులను వెంటనే విడుదల చేయాలని %జూవీ% జిల్లా నాయకుడు రమేష్ బాబు డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. తమ పార్టీ వారిని అక్రమంగా పోలీసులు అరెస్టులు చేసి నిర్బంధించటాన్ని జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకురాలు నూర్జహాన్ పాల్గొన్నారు.

## మోడీ దిష్టిబొమ్మ దహనం

**నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త**
కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని మోడీ పర్యటన సందర్భంగా ఐఎఫ్ టియు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా శనివారం నిజామాబాద్ కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో గో బ్యాక్ మోడీ అంటూ శనివారం దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్మికులను మోసం చేసే మోడీ ఏం మొహం పెట్టుకొని కార్మిక వర్గం పనిచేసే చోటుకి వస్తున్నారని అన్నారు.

## ఇది అప్రజాస్వామిక చర్య

**నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త**
మోడీ పర్యటనకు సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా ఎలాంటి నిరసన కార్యక్రమానికి పిలుపు ఇవ్వకపోయినా ప్రజపంథా, అనుబంధ నాయకుల్ని ముందస్తు అరెస్టు చేయడం అప్రజాస్వామిక చర్య అని %నూ×ఖమీా% రాష్ట్ర కార్యదర్శి వి.ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈ అప్రజాస్వామిక చర్యను తీవ్రంగా ఖండించాలని ప్రజాస్వామికవాదులకు పిలుపునిచ్చారు.

## అంజన్న ఆలయంలో సింధూర పూజలు

**నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త**
నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో కార్తీకమాసం శనివారాన్ని పురస్కరించుకొని స్వామివారికి సింధూర పూజ, నాగవల్లి దళార్చన,అభిషేకం,అర్చన హారతి, మొదలగు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు అర్చకులు ప్రవీణ్ శర్మ తెలిపారు. స్వామి వారి దర్శనానికి వచ్చిన భక్తులు టెంకాయలు కొట్టి అర్చన హారతి మొదలగు పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు.

## దశదినకర్మ ఏర్పాట్లను పర్యవేక్షించిన ప్రజా ప్రతినిధులు



**బిక్కనూర్, ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ మాతృమూర్తి గంప రాజవ్వ దశదినకర్మ ఆదివారం జరగనున్న నేపథ్యంలో ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, ఉర్దూ అకాడమీ రాష్ట్ర చైర్మన్ ముజీబోద్దీన్, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వేణు గోపాలరావు పర్యవేక్షించారు. దశదినకర్మకు ముఖ్యమంత్రి తో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, అన్ని పార్టీల నాయకులు, నియోజకవర్గంలోని టిఆర్ఎస్ పార్టీ నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరు కానుండడంతో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని నాయకులకు ఆదేశించారు. ఈ సందర్భంగా పార్కింగ్ ప్లేస్ తో పాటు, భోజనాల కోసం ప్రభుత్వ ఉన్నత పాఠశాల తో పాటు, స్థానిక ఫంక్షన్ హాల్ లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ముఖ్యమంత్రి వస్తున్నారని సమాచారంతో గ్రామాన్ని అందంగా ముస్తాబు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## జాతి నిర్మాణానికి విద్యనే పునాది

### జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్మోహన్




**డిచ్‌పల్లి ప్రభాతవార్త**
డిచ్పల్లి మండల కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్లో "సెలబ్రేషన్ ఆఫ్ మైనారిటీ డే',"నేషనల్ ఎడ్యుకేషన్ డే"లి సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా యువ నాయకులు జిల్లా పరిషత్ ఆర్థిక ప్రణాళిక సంఘ సభ్యులు జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్మోహన్ ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొని లిబాజిరెడ్డి జగన్మోహన్ గారులి మాట్లాడుతూ... ముందుగా ప్రతి ఒక్కరికి జాతీయ విద్యా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.. విద్య అనేది వ్యక్తి ప్రగతికే కాదు,మొత్తం జాతి నిర్మాణానికి,పురోగతికి కూడా పునాది వంటిది. ఈ నేషనల్ ఎడ్యుకేషన్ డే,"ప్రాథమిక విద్యని ఉచిత విద్యగా" చేసి ప్రతి భావి భారత పౌరుడు విద్యని అభ్యసించేలా చేసిన మహోన్నతమైన వ్యక్తి , స్వతంత్ర భారతదేశం యొక్క మొదటి విద్యాశాఖ మంత్రి శ్రీ మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి జయంతి నాడు నిర్వహిస్తారు అని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులందరూ గురువులు చెప్పే పాటలను, శ్రద్ధగా వింటూ ప్రాక్టీస్ అవలంబించి, ప్రతి ఒక్కరు ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు, మి యొక్క తల్లిదండ్రుల కన్న కలలను బాగా చదువుకొని నెరవేర్చాలని సూచించారు, విద్యార్థులు అందరూ సమయం దొరికినప్పుడల్లా లైబ్రరీకి వెళ్తూ పుస్తకాలను చదువుతూ ఉండాలి, ఎంత చదివితే, అంత జ్ఞానం మనకు పెంపొందుతుంది అని ఆయన విద్యార్థులకు వివరించారు. సామాజికంగా, ఆర్థికంగా, విద్యాపరంగా మైనారిటీలు అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో గౌరవనీయులు ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ గారి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేసింది. ప్రతి విద్యార్థికి సంవత్సరానికి రూ.? 1.20 లక్షలు ఖర్చు అవుతుంది అని ఆయన అన్నారు. తదనంతరం క్రీడలో గెలుపు ఓటమిలనేది సహజం కావున, గెలిచిన వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక జడ్పిటిసి శ్రీమతి శ్రీ దాసరి ఇందిరా లక్ష్మీ నరసయ్య గారు, మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి గారు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు మోహన్ రెడ్డి గారు, మండల కో ఆప్షన్ నహీంమ్ గారు, సర్పంచ్ యూసఫ్ గారు, హరికిషన్ గారు, స్థానిక ప్రిన్సిపాల్ గారు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నల్ల బెలూన్లతో నిరసన



**నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త**
సిపిఐ, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిజాంబాద్ నగరంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో నరేంద్ర మోడీ తెలంగాణ పర్యటన నిరసిస్తూ నల్ల బెలూన్లతో నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా లిసిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వై. ఓమయ్య మాట్లాడుతూ నరేంద్ర మోడీ దేశ ప్రధానిగా రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ కి వస్తున్న సందర్భంగా ఎన్నికల సందర్భంగా మోడీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రధానంగా ప్రభుత్వ రంగ సంస్థ లు ప్రైవేట్ వ్యక్తులకు కారు చౌకగా ధారాదత్తం చేస్తున్న మోడీ, పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ ధరలు పెంచడం ద్వారా నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచిన మోడీ, ఈ దేశంలో ఉన్న చిన్న మధ్య తరగతి వ్యాపారస్తులు వ్యాపారాలు నడవకుండా అంబానీ ఆదానీలకే ప్రాధాన్య తీస్తున్న మోడీ, పెద్ద నోట్ల రద్దు ద్వారా దేశార్థిక వ్యవస్థను దివాలా తీసిన మోడీ, తెలంగాణ రాష్ట్ర విభజన హామీలను నెరవేర్చని మోడీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయని మోడీ, 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు కోడ్ లు గా మార్చిన మోడీ, విద్యా కాషాయీకరణ పేరుతో ప్రైవేటు విద్యాసంస్థలకు ప్రోత్సహిస్తున్న మోడీ ఏ ముఖం పెట్టుకుంటే తెలంగాణ వస్తాడని ప్రశ్నించారు. కావున మోడీ తన పర్యటనలో పై ప్రశ్నలకు తెలంగాణ సమాజానికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయ కులు ముత్యాలు, అమర్, సురేష్ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్య క్షురాలు అంజలి నాయకుల కుశాల్, నవీన్‌పాల్గొన్నారు.

## కొనసాగుతున్న వరిధాన్యం సేకరణ

**బిక్కనూర్, ప్రభాతవార్త :**
మండలంలోని అంతంపల్లి గ్రామంలో సింగిల్ విండో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ వెంకట్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీ పరిధిలోని రెండు గ్రామాలలో ఏర్పాటుచేసిన ప్రభుత్వ వరి కొనుగోలు కేంద్రాల నుండి ఇప్పటివరకు 6 వేల క్వింటాళ్ల వరి ధాన్యాన్ని సొసైటీ పరిధిలో సేకరించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈవో శ్రీనివాస్, డైరెక్టర్లు, పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం ఆజాద్ ఆశయాలను కొనసాగించాలి

**నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త**
నగరంలోని కాంగ్రెస్ భవన్లో భారత రత్న డాక్టర్ అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ మైనారిటీ నగర అధ్యక్షుడు ఏజాద్ ఆధ్వర్యంలో నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ అర్బన్ ఇంచార్జ్ తాహెర్బిన్ హుందాన్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం ఆజాద్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఆయన ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త**
భవన నిర్మాణ కార్మికుల సమ స్యలు పరిష్కరించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గంగాధర్ డిమాండ్ చేశారు. నగరంలోని ప్రెస్క్లబ్లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలే కరుల సమా వేశంలో ఆయన మాట్లాడారు. కార్మి కులందరికీ ఈఎస్ఐతో పాటు పెన్షన్ సౌకర్యం కల్పిం చాలని తెలిపారు. భవన నిర్మాణ కార్మికులను ప్రభుత్వం పూర్తిగా విస్మ రించిందని ఆరోపించారు. 60 రంగాలలో కార్మికులు పనిచేస్తున్నారని గుర్తు చేశారు.

## ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త**
నూతన పార్లమెంట్ భవనానికి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు పెట్టాలని నవంబర్ 28న నిర్వహించే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ గజ్జలకాంతం అన్నారు. నగరం లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో శుక్రవారం అఖిల భారతీయ సఫాయి మజ్దూర్ సంగ్ జాతీయ కార్యదర్శి మచ్చర్ల శ్రీనివాస్ అధ్యక్షతన చలో ఢిల్లీ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లా డుతూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పార్ల మెంట్ భవనానికి భారతరత్న అంబేద్కర్ పేరు పెట్టా లని సూచించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలని కోరారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల బిల్లులు పంపిణీ

**బాన్సువాడ, ప్రభాతవార్త**
డబుల్ బెడ్ రూమ్ బిల్లులను శుక్రవారం తెరాస బాన్సువాడ ఇంచార్జ్ పోచారం సురేందర్ రెడ్డి పంపిణీ చేశారు. బాన్సువాడ నియోజకవర్గం లోని వర్ని మండల ఎస్ ఎన్ పురం గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లులను నిర్మిస్తున 25మంది లబ్ధి దారులకు మంజూరైన బిల్లులను నగదు రూపంలో తమ చేతుల మీదుగా అంద జేసిన తెరాస పార్టీ నాయకులు పోచారం సురేందర్ రెడ్డి. అనంతరం ఎస్ ఎన్ పురం గ్రామంలో నిర్మిస్తున జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ బాలికల పాఠశాలలో అదనపు గదుల పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మునుగోడు ఉప ఎన్నికలో నైతికంగా బిజెపిదే గెలుపు

**నిజామాబాద్ టౌన్, ప్రభాతవార్త**
మునుగోడు ఉపఎన్నికలో నైతికంగా బిజెపి గెలిచిందని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు నగ రంలోని జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మునుగోడులో మద్యం, డబ్బు విచ్చలవిడిగా పంచి టిఆర్ఎస్ అక్రమంగా గెలి చిందని ఆరోపించారు. ఎమ్మెల్యేలు మంత్రులు మును గోడు లోనే ఉండి డబ్బులు వెదజలిన మెజారిటీ రాలే దని అన్నారు. ఈ ఫలితం ఎలా ఉన్నా అక్కడ బిజెపి బలం పెరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై విద్యార్థులకు అవగాహన

**బాన్సువాడ ప్రభాతవార్త**
బాల్యవివాలపై విద్యార్థులకు శుక్రవారం వెంకటరమణ దేశాయ్క అవగాహన కల్పించారు. కోనాపూర్ గ్రామ ములో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు , ఏ ఎన్ ఎం శోబ. పరిశుభ్రత ,,హ్యాండ్ వ్యాషింగ్, బాల్య వివాహాల, వీటి గురించి విద్యార్థులకు. చెప్పటం జరి గింది. చక్కగా చదివి మంచ్చి మార్కులు సాధించాలని. గ్రామానికి పాఠశాలకు. ఉపాధ్యాయులకు. తల్లి తం డ్రులకు. పేరు తేవాలని. చెప్పటం జరిగింది. ఈ అవ గాహన సదస్సులులో ఏఎన్ఎం శోబ, ఉపాధ్యా యు లు, దుర్గా ప్రసాద్ అంజయ్య నర్సింగరావు, విజ య లక్ష్మి ,ఆఫ్రోజీ, ఆరోగ్య సిబ్బంది,పల్లవి, పాల్గొన్నారు.